యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

## “ఒక పాఠశాల మిషను పొలముగా మారినప్పుడు”

## ట్రాన్స్-యూరోపియన్ డివిజన్



నాలుగవ త్రిమాసం

అక్టోబర్, నవంబర్ , డిసెంబర్- 2026

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**

# విషయసూచిక

**ఫిన్లాండ్**

1వ నివేదిక - **హెల్సిన్కి పట్టణవీధులలో కుటుంబమును కనుగొనుట .......5**
అక్టోబర్ 3

2వ నివేదిక - **ప్రతి అడుగు ఒక పోరాటమే ... ........................................8**
అక్టోబర్ 10

3వ నివేదిక - **"నా జీవితాన్ని మార్చండి"................ .........................................11**
అక్టోబర్ 17

**క్రొయేషియా**

4వ నివేదిక - **ఎప్పుడూ ఒంటరిని కాదు ..................................................... 14**
అక్టోబర్ 24

5వ నివేదిక - **"నాకు సత్యమును చూపుము" .............................................. 17**
అక్టోబర్ 31

6వ నివేదిక - **తప్పిపోయిన భాగమును కనుగొనుట...............................20**
నవంబర్ 7

7వ నివేదిక - **ఎదగడానికి తగినంత స్థలం ..............................................23**
నవంబర్ 14

**పోలాండ్**

8వ నివేదిక - **"ఒక పాఠశాల మిషను పొలముగా మారినప్పుడు"....................... 25**
నవంబర్ 21

9వ నివేదిక - **బైబిల్‌ను తెరచుట - హృదయములను తెరచుట...........................28**
నవంబర్, 28

10వ నివేదిక - **ఆశ్రయంగా మారిన ఒక పాఠశాల .......................................31**
డిసెంబర్ 5

**యునైటెడ్ కింగ్డమ్**

11వ నివేదిక - **ద్వారాలను తెరువగలిగిన సంగీతం ...............................33**
డిసెంబర్ 12

12వ నివేదిక - **సంగీతం కంటే ఎక్కువ .........................................................36**
డిసెంబర్ 19

13వ నివేదిక - **13వ సబ్బాతు - సేవ కొరకు అంకితం చేసుకొనుట........ 38**
డిసెంబర్ 26

## సంపాదక కార్యనిర్వహణ వర్గము

| | | |
|---|---|---|
| **ఆండ్రూ మెక్‌ఛెస్‌ని** | : | సంపాదకుడు |
| **వెండీ ట్రిమ్** | : | సహాయ సంపాదకులు |
| **ఎమిలి హార్డింగ్** | : | కూర్పు డిజైనింగు |

## ఎడ్వెంటిస్టు సేవ శాఖ కార్యాలయం

| | | |
|---|---|---|
| **గేరీ క్రూస్** | : | డైరెక్టరు |
| **రిక్ కాజియుర** | : | సమాచార డైరెక్టరు |
| **హోమర్ ట్రెయారిటిన్** | : | అధ్యయన కేంద్రము డైరెక్టరు |

## సమాచార శాఖ కార్యవర్గం

| | | |
|---|---|---|
| **ఆండ్రూ మెక్ షెస్ని** | : | సంపాదకులు, మిషను పొలపు |
| **లారీ ఫావ్వో** | : | ప్రొజెక్టు మేనేజరు |
| **కైలా ఇవర్టు** | : | ప్రొజెక్టు మేనేజరు |
| **రికి ఆలివర్సు** | : | వీడియో ప్రొడ్యూసరు |
| **డొన్నా రోడిల్** | : | సహాయ సంపాదకురాలు |

**వెబ్‌సైట్ : www.adventist.mission.org.**

# ప్రియమైన సబ్బాతు బడి నాయకులకు

ఈ త్రిమాసం యొక్క మిషను పొలపు వార్తలు ట్రాన్స్-యూరోపియన్ డివిజన్ నుండి వచ్చుచున్నవి. ఈ డివిజను నందు - అలాండ్ దీవులు, అల్బేనియా, బోస్నియా మరియు హెర్జెగోవినా,క్రొయేషియా, డెన్మార్క్, ఎస్టోనియా, ఫారో దీవులు, ఫిన్లాండ్, ఐర్లాండ్, ఐల్ ఆఫ్ మ్యాన్, జెర్సీ, లాట్వియా,లిథువేనియా, మాంటెనెగ్రో, నెదర్లాండ్స్, ఉత్తర మాసిడోనియా, నార్వే, పోలాండ్, సెర్బియా, స్లోవేనియా,స్వీడన్, గ్రేట్ బ్రిటన్ (యునైటెడ్ కింగ్డమ్ మరియు ఉత్తర ఐర్లాండ్,) మరియు సైప్రస్ యొక్క దక్షిణ భాగం కలవు.

ట్రాన్స్–యూరోపియన్ డివిజన్ లో 91,496 మంది ఎడ్వెంటిస్టులతో సహా 208.3 మిలియన్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. అంటే ప్రతి 2,276 మందికి ఒక ఎడ్వెంటిస్ట్  నిష్పత్తి లో ఉన్నారు.

ఈ త్రిమాసం యొక్క 13వ  సబ్బాతు కానుకలలో కొంత భాగం ఫిన్లాండ్, పోలాండ్, క్రొయేషియా మరియు యునైటెడ్ కింగ్డమ్‌లో పేర్కొనబడిన నాలుగు దేశాలలోని  ఐదు ప్రాజెక్టులకు వినియోగించ బడును.

1. ఫిన్‌లాండ్ లోని, హెల్సింకి నందలి ఐకోస్ చర్చినందు ఫ్యామిలీ మిషన్ సెంటర్‌ను  ఏర్పాటు చేయుట
2. పోలాండ్‌లో 2 ప్రాజెక్టులు – పోడ్కోవా లెస్నాలోను మరియు పోలాండ్లోను మొట్టమొదటి ఎడ్వెంటిస్ట్ ప్రాథమిక పాఠశాల లైన “కొంపాస్ “ను విస్తరించుట.
3. క్రొయేషియా లోని జాగ్రెబ్ నందలి  సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ చర్చిని పునర్నిర్మించుట.
4. ఇంగ్లాండ్, యునైటెడ్ కింగ్డమ్ లోని ఇంగ్లాండ్ నందలి కమ్యూనిటీ పాఠశాలల్లో “ సేఫ్ స్పేస్ 2బి “ఔట్రీచ్ కేంద్రాలను ఏర్పాటు చేయుట.

బైబిల్ నందు స్థిరపడి ఎడ్వెంటిస్ట్ సేవా పరిచర్యపై దృష్టియుంచి ప్రపంచవ్యాప్తంగా జరిగించుచున్న సేవను బట్టి మీకు కృతజ్ఞతలు.

ఇట్లు
క్రీస్తునందు మీ సేవకులు
**జీనా వాలెన్**
సంపాదకులు, మిషను పొలపు వార్తలు

1వ నివేదిక　　　　అక్టోబర్ 3, 2026



# హెల్సిన్కి పట్టణ వీధులలో కుటుంబమును కనుగొనుట

**జెన్నీ - ఫిన్లాండ్**

హెల్సిన్కి సిటీ సెంటర్లో ఒక శీతాకాలపు రోజున జెన్నీ, చర్చి కోసం వెతకలేదు కానీ ఆమె స్నేహితుల కోసం ప్రార్థిస్తున్నది. జెన్నీ, కేవలం మూడు నెలల క్రితమే విశ్వాసంతో కూడిన వ్యక్తిగత ప్రయాణం ప్రారంభించింది. ఆమె తన తల్లి కోసం డాక్టర్ అపాయింట్మెంట్ కొరకు అక్కడ వేచియున్నప్పుడు, సిటీ సెంటర్ ఉన్న వీధిలో జెన్నీ అటూ ఇటూ తిరుగుతూ క్రైస్తవ సమాజం కోసం నిశ్శబ్దంగా దేవునిని వేడుకొనెను. వెంటనే, రద్దీగా ఉండే సిటీ సమీపంలో ఒక నిర్దిష్ట వీధిలో ఇంకా కొంచెము ముందుకు నడవాలన్న ప్రేరేపణ ఆమెకు కలిగింది. ఆమెకు కలిగిన ప్రేరేపణ ను బట్టి ఆమె తీసుకున్న నిర్ణయం సమస్తాన్నీ మార్చివేసింది.

అక్కడ ఆమె హెల్సింకీలోని 'ఒయికోస్ హౌస్' (ఒక సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి శాఖ)కు చెందిన ఒక చిన్న బృందాన్ని కలుసుకొనెను. ఆ బృందంలోని ఒక స్వచ్ఛంద సువార్త సేవకుడు ఆమెను ఊహించని ఒక ప్రశ్న అడిగాడు: "మీ కోసం ఎవరైనా ఎప్పుడైనా ఒక కవిత రాశారా?" ఆమె 'లేదు' అని చెప్పినప్పుడు, అతను ఆమెను మూడు పదాలను చెప్పమని కోరాడు. ఆమె చెప్పిన వాటిలో ఒకటి "శాంతి" అనే పదము. మాటల సందర్భంలో, తాను దేవునిని నమ్ముతానని జెన్నీ చెప్పింది; అయితే, వారు క్రైస్తవ బృందమని ఆమెకు అప్పటికి తెలియదు. వారు ప్రజలను చర్చికి ఆహ్వానిస్తున్నామని వివరించినప్పుడు, లిండా అనే మరో వాలంటీర్ "ఒయికోస్ హౌస్" గురించి తెలియజేసింది. వారు సంప్రదింపులు జరిపి వారి వివరాలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు, ఆ తర్వాత ఆమెకు ఒక సాధారణ ఆహ్వానం అందించబడింది.

మొదట్లో జెన్నీ సంకోచించింది. కానీ, ఆ వీధిలో తనను నడిపించిన దేవుని పైనే ఆమె నమ్మకం ఉంచింది. "నాకు భయం వేయలేదు,అని ఇది దేవుని సంకల్పమేనని నాకు తెలుసు."అని ఆమె తర్వాత చెప్పింది. రెండు వారాల తర్వాత, ఆమె "ఒయికోస్ హౌస్" కు వెళ్ళింది.

"అక్కడ నేను ఒక చర్చి భవనాన్ని ఊహించుకున్నాను. కానీ లోపల

కేవలం ఒక కుటుంబం భోజనం చేస్తూ ఉంటే, ఈ పరిస్థితి ఏమిటి అని ఆశ్చర్య పడ్డాను.అయినను, "ప్రభువా, నీవే నన్ను ఇక్కడికి నడిపించావు...కాబట్టి ఇకముందు కూడా నన్ను నడిపించు.'"అని నేను ప్రార్థించాను"అని జెన్నీ చిరునవ్వుతో జ్ఞాపకం చేసుకొనెను.

"ఒయికోస్ హౌస్" లో ఆమెకు సాదర స్వాగతం లభించింది. ఆరాధన కార్యక్రమం సహజంగానే చిన్న సమూహాల సంభాషణలుగా మారింది, అలాగే అపరిచితులు త్వరగానే స్నేహితులుగా మారిపోయారు. "వెంటనే అది ఒక కుటుంబంలా అనిపించింది. అందుకే, నేను అక్కడికి వెళ్లడం కొనసాగించాను "అని ఆమె చెప్పింది.

జెన్నీ తల్లిదండ్రులు ఇద్దరు వేర్వేరు మతాలకు చెందిన వారు కావడంతో విభిన్నమైన మత వాతావరణంలో పెరిగింది. ఆమె జీవితంలో చర్చికి ఎప్పుడూ నిలకడగా వెళ్ళలేదు. యుక్త వయస్సులో, ఆమె లోక సంబంధమైన జీవనశైలిని గడిపింది. ప్రేమ వ్యవహారంలో విఫల మవడం, మరియు బాధాకరమైన సంబంధాలు ఆమెను మానసికంగా కృంగదీశాయి."నేను దయనీయ స్థితిలో ఉ న్నాను.ఆధారం కొరకు వెతుకుతున్నాను. అది దేవుని గురించి అని నాకు తెలుసు. అది నాకున్న చివరి ఆశ" అని ఆమె చెప్పింది.

నిరాశ నిండిన హృదయముతో "దేవా నీవు నిజంగా ఉంటే దయచేసి నాకు సహాయం చేయండి అని దేవునికి ఆమె ప్రార్థన చేసింది. అందుకు దేవుడు సమాధానమిచ్చాడు.జెన్నీకి, ప్రార్థన ద్వారా, యేసుతో వ్యక్తిగతంగా సంబంధం ఏర్పడటం ప్రారంభమైనది.ఆమె గత జీవితంలోని చేదుఅనుభవాలు, తొలగించబడుటకు దేవుడు సహాయం చేశాడు. తనను మోసం చేసిన ప్రియుడిపై ఉన్న ద్వేషం,మరియు కోపాన్ని యేసు తొలగించాడని జెన్నీ గ్రహించింది. " క్షమాగుణం ద్వారా, ఆమె తన మాజీ ప్రియుడికి సువార్తను పంచగలిగింది---ఇది ఆమె సొంతంగా ఎప్పటికీ చేయలేకపోయే పని. తన పాత జీవితం నుండి బయటపడిన తర్వాత, కొత్త స్నేహితుల కోసం జెన్నీ , తన కుటుంబంతో కలిసి దేవునికి చేసిన ప్రార్థనలకు "ఒయికోస్ హౌస్" లో ద్వారా సమాధానం లభించింది.

"ఒయికోస్ గురించి నాకు బాగా నచ్చిన విషయం ఏమిటంటే, అదొక కుటుంబం లాంటిది. ఎన్నో రకాల నేపథ్యాల నుండి వచ్చిన ప్రజలుఅయినప్పటికి వారంతా అంతా చక్కగా కలిసిపోయారు." అని జెన్నీ చెప్పింది.

ఆ సంఘం ద్వారా, అసలు ఒయికోస్ ప్రధాన బృందంలో సభ్యుడుగా ఉన్న టిమ్మోని, జెన్నీ కలుసుకొనెను. వారి స్నేహం, విశ్వాసం, ప్రార్థనల పై ఆధారపడిన సంబంధంగా వృద్ధి చెందింది. తొమ్మిది నెలల పాటు ప్రేమించుకున్న తర్వాత, వారు "ఎరైజ్" అనే కార్యక్రమంలో నిశ్చితార్థం చేసుకుని, జూలై 2025లో వివాహం చేసుకున్నారు.

ఫిన్లాండ్లో ఏర్పాటు చేయబడిన ఎరైజ్ కార్యక్రమంలో జెన్నీ కూడా పాల్గొన్నారు, తూర్పు ఫిన్లాండ్లో మూడు నెలల శిక్షణ మరియు ఔట్రీచ్ కార్యక్రమం జరిగింది. అక్కడ, బైబిల్ అధ్యయనం, కమ్యూనిటీ లివింగ్ మరియు హ్యాండ్స్ – ఆన్ ఔట్రీచ్ కార్య క్రమాలు ఆమెలో విశ్వాసాన్ని మరింతగా పెంచాయి."నేను నేర్చుకున్న అతి ముఖ్యమైన విషయం యేదనగా "దేవుడు ప్రేమాస్వరూపి అనగా బైబిల్ మొత్తం అందులో కలిసి ఉన్నది."అని జెన్నీ అంటున్నారు.

ఈ రోజు, జెన్నీ " బాలల ప్రారంభ విద్య" అనే కోర్సును హెల్సింకి విశ్వవిద్యాలయంలో చదువుచున్నారు. భవిష్యత్తులో సేవ కోసం సిద్ధమవుతున్నారు. తాను మొట్టమొదటగా హాజరైన ఒయికోస్ హౌస్ సమీపంలో, ఆమె మరియు టిమ్మో నివసిస్తున్నారు. తన జీవితాన్ని వెనక్కి తిరిగి చూచినప్పుడు, దేవుని నడుపుదలను జెన్నీ స్పష్టంగా చూచింది.

ఒక పట్టణ వీధిలో ఒక సాధారణ ప్రార్థన నుండి ఆధ్యాత్మిక కుటుంబానికి, పునరుద్ధరించబడిన జీవితమునకు నడిపించబడినది. దేవుని సువార్త పరిచర్య కొరకు ఆమె హృదయం సిద్ధంగా ఉంది. ఫిన్లాండ్ అంతటా, చాలా మంది యువకులు, జెన్నీ వలె సేవ చేయుటకు ఇష్టపడుతున్నారు. వారు విశ్వాసంతో సంఘ ప్రయోజనం కోసం వెతుకుతున్నారు,

ఈ త్రిమాసం యొక్క పదమూడవ సబ్బాతు కానుకలు "ఒయికోస్ హౌస్" కొత్త చర్చి ప్లాంట్లు ప్రారంభించుటకు వినియోగించబడును. హెల్సింకి వీధి, జెన్నీని ఆధ్యాత్మిక కుటుంబానికి నడిపించిన రీతిగా ఇతరులు క్రీస్తునందు కొత్త జీవితం కనుగొని, వారి స్వంత విశ్వాస ప్రయాణం కొనసాగించుటలో సహాయపడండి.